"వ్యర్థమును మరియు నెగెటివ్ ను అవాయిడ్ చేసి (తప్పించుకుని) అవార్డును తీసుకునేందుకు పాత్రులుగా అవ్వండి"

ఈ రోజు బాప్ దాదా పరమాత్మ ప్రేమకు పాత్రులైన తమ ఆత్మలను చూస్తున్నారు. పరమాత్మ ప్రేమ ఆనందమయమైన ఊయల, ఆ సుఖమయమైన ఊయలలో సదా ఊగుతూ ఉంటారు. పరమాత్మ ప్రేమ అనేక జన్మల దుఃఖాలను ఒక్క క్షణంలో సమాప్తము చేస్తుంది. పరమాత్మ ప్రేమ సర్వ శక్తి సంపన్నమైనది, అది నిర్బల ఆత్మలను శక్తిశాలిగా చేస్తుంది. ఇటువంటి శ్రేష్ఠమైన పరమాత్మ ప్రేమకు ఎంత కొద్దిమంది ఆత్మలైన మీరు పాత్రులు. ఇటువంటి శ్రేష్ఠ పాత్రులైన ఆత్మలను బాప్ దాదా చూస్తూ-చూస్తూ హర్షితులవుతారు. బాబా ఏ విధంగా హర్షితులవుతారో, అదే విధంగా పిల్లలు కూడా హర్షితులవుతారు కానీ నంబరువారుగా. బాప్ దాదా పిల్లలు ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ఇదే వరదానాన్ని ఇస్తున్నారు - సదా పరమాత్మ ప్రేమ అనే ఊయలలో ఊగే అవినాశీ రత్న భవ. ఈ ప్రేమ అనే ఊయల నుండి మనస్సు రూపీ పాదాన్ని కింద పెట్టకండి ఎందుకంటే మొత్తము విశ్వములోని ఆత్మలలోకల్లా పరమాత్మునికి అల్లారు ముద్దు అయినవారు, ప్రియమైనవారు మీరే. కావున బాప్ దాదా పిల్లలకు ఇవే ఆశీర్వాదాలను ఇస్తున్నారు - ఈ పరమాత్మ ప్రేమలోనే లవలీనులై ఉండండి. ఇటువంటి లవలీనులైన ఆత్మల వద్దకు ఎటువంటి పర-స్థితి లేక మాయా అలజడి రాలేదు. పాదము కింద పెట్టినట్లయితే మాయ కూడా భిన్న-భిన్న ఆటలను ఆడేందుకు వస్తుంది, భిన్న-భిన్న రూపాలను ధరించి ఆకర్షిస్తుంది. లవలీన ఆత్మల యొక్క సర్వ శక్తుల ముందు మాయ కన్నెత్తి కూడా చూడలేదు. మీ మూడవ నేత్రము, జ్వాలాముఖి నేత్రము మాయను శక్తిహీనంగా చేస్తుంది. కావున విశేష ఆత్మలైన మీ అందరికీ, బ్రాహ్మణులందరికీ బాప్ దాదా ద్వారా జన్మ తీసుకున్నప్పటి నుండే మూడవ నేత్రము లభించి ఉంది. కానీ బాబా చూస్తున్నారు - అప్పుడప్పుడు పిల్లల యొక్క మూడవ నేత్రము చాలా శ్రమతో కూడిన పురుషార్థము చేస్తూ-చేస్తూ అలసిపోతుంది మరియు అలసిపోయిన కారణంగా మూసుకుపోతుంది. మాయ వద్ద కూడా చూసేటువంటి నేత్రం చాలా దూరదృష్టి కలదిగా ఉంటుంది, దూరం నుండే చూసేస్తుంది. ఇప్పుడిక నా రాజ్యం పోయినట్లే అని ఇప్పుడు మాయ కూడా అర్థం చేసుకుంది, అందుకే మాయకు భయపడకండి. చాలా సంతోషంగా, సర్వ శక్తుల ఆధారంతో మాయకు వీడ్కోలు ఇవ్వండి. వచ్చేందుకు అవకాశాన్ని ఇవ్వకండి, వీడ్కోలు ఇవ్వండి. మాయ కూడా బ్రాహ్మణ ఆత్మలతో, శ్రేష్ఠ ఆత్మలతో యుద్ధం చేస్తూ-చేస్తూ అలసిపోయింది. బలహీనత కారణంగా మీరే స్వయం మాయను ఆహ్వానిస్తారు. అది అలసిపోయి ఉంది కానీ మీరు ఆహ్వానించేటప్పటికి అది కూడా అవకాశాన్ని తీసుకుంటుంది. ఇప్పుడు శక్తిహీనంగా అయిపోయింది. మీ అందరి అనుభవము ఏమి చెప్తుంది? ఇప్పుడు మాయలో ముందు ఉన్నంత శక్తి ఉందా? దానిలో శక్తి ఉందా లేక మీరు శక్తిశాలులా? అది ప్రయత్నమైతే చేస్తుంది ఎందుకంటే మీరే ఆహ్వానిస్తారు కనుక అది అవకాశాన్ని ఎందుకు తీసుకోదు. బలహీనులుగా ఎందుకు అవుతారు? బాబా అడుగుతున్న ప్రశ్న ఏమిటంటే - మీరు మాస్టర్ సర్వశక్తివంతులా కాదా? అందరూ మాస్టర్ సర్వశక్తివంతులేనా? అప్పుడప్పుడు సర్వశక్తివంతులా లేక సదా సర్వశక్తివంతులా? మీరు ఎవరు? సదా శక్తిశాలులా? మరి ఇప్పుడిక వెళ్ళిపో అని మాయకు చెప్పమంటారా? మీరు దానిని పిలవకండి. ఇప్పుడు సమాప్తం చేయి అని బాబా మాయకు చెప్తారు. అప్పుడు మాయ - నన్ను ఆహ్వానిస్తున్నారు అని బాబాకు చెప్తుంది. మరి బాబా ఏం చెయ్యాలి? ఒకవేళ ఏ రకమైన బలహీనత అయినా మనసులోనైనా, మాటలలోనైనా లేక సంబంధ-సంపర్కములోనైనా వస్తే, అది మాయను ఆహ్వానించడము అని అర్థం చేసుకోండి. దానికి కూడా ఆహ్వానపు వైబ్రేషన్లు చాలా త్వరగా చేరుకుంటాయి.

ఈ మహా ఉత్సవాన్ని అయితే చాలా బాగా జరుపుకుంటున్నారు. కానీ ఉత్సాహము సదా ఉండాలి, అందుకే ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సంవత్సరము చాలా ఉత్సవాలను జరుపుకుంటున్నారు కదా? (ఈ గ్రూపులో ఈశ్వరీయ సేవలో ఆది రత్నాలైన సోదరుల సన్మాన సమారోహమును మరియు టీచరు అక్కయ్యల సిల్వర్ జూబ్లీ కార్యక్రమమును ఏర్పాటు చేయడం జరిగింది). ప్రతి గ్రూపులో ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు కావున బాప్ దాదా ఈ సంవత్సరము ఉత్సవాన్ని జరుపుకోవటము అనగా మాయకు వీడ్కోలు ఇవ్వటము అని భావిస్తారు. కేవలం గోల్డెన్ చున్నీని వేసుకుని కూర్చోవటం కాదు, గోల్డెన్ చున్నీని ధరించటం అంటే గోల్డెన్ యుగానికి చెందినవారిగా అవ్వటము. దృశ్యమైతే చాలా మంచిగా అనిపిస్తుంది కానీ సదా గోల్డెన్ స్థితి అనే చున్నీని ధరించి ఉండాలి. అలా కాకుండా చున్నీని తీసారు, ఉత్సవం పూర్తయ్యింది, మళ్ళీ ఎలా ఉన్నవారు అలానే ఉండిపోవటము కాదు. ఇది ఉత్సాహాన్ని కలిగించే

ఫంక్షన్. కావున ఎవరైతే ఉత్సవాన్ని జరుపుకున్నారో లేక జరుపుకోవటానికి వచ్చారో వారు చేతులెత్తండి. బాప్ దాదా సంతోషిస్తున్నారు. బాగా జరుపుకోండి కానీ జరుపుకోవటము అనగా తయారవ్వటము మరియు తయారుచెయ్యటము. ఉత్సవాన్ని జరుపుకునే సమయంలో మీకు మీరు ఈ విషయాన్ని అండర్ లైన్ చేసుకోండి - సదా స్మృతి మరియు సేవ యొక్క ఉత్సాహములో ఉండే ఆత్మను. బాప్ దాదాకు కూడా దృశ్యం మంచిగా అనిపిస్తుంది. కనుక ఈ సంవత్సరాన్ని బాప్ దాదా మాయకు వీడ్కోలు ఇచ్చే సంవత్సరంగా జరపాలని కోరుకుంటున్నారు. మరి ఇటువంటి ఉత్సవాన్నే జరుపుకుంటారు కదా? రేపు ఏదైతే జరుపుకుంటారో, అది ఈ విధంగానే జరుపుకుంటారు కదా. సిల్వర్ జూబ్లీని జరుపుకుంటారు కదా? గోల్డెన్ జూబ్లీ అయినా లేక సిల్వర్ జూబ్లీ అయినా, అదైతే ఉత్సవమే కదా! మేమైతే సిల్వర్ జూబ్లీ వారము, ముందు గోల్డెన్ జూబ్లీ వారు తయారవ్వాలి, అప్పుడు మేము తయారవుతాము అని అనుకోకండి. ఇలా ఆలోచించకండి. మరియు ఎవరైతే జరుపుకోలేదో వారు - ఉత్సవాన్ని జరుపుకునేవారి కోసమే బాప్ దాదా చెప్తున్నారు అని భావించకండి. ఇది అందరి కోసము చెప్తున్నారు. బ్రాహ్మణ జీవితం యొక్క ఉత్సవాన్ని అయితే జరుపుకున్నారు కదా! బ్రాహ్మణులుగా అయితే అందరూ అయ్యారా లేక బ్రాహ్మణులుగా కూడా అవుతూ ఉన్నారా? అయిపోయారు. కనుక బ్రాహ్మణ జన్మ యొక్క ఉత్సవాన్ని జరుపుకునే ఆత్మలు అనగా సదా ఉత్సాహములో ఉండటము మరియు ఇతరులను కూడా ఉత్సాహములోకి తీసుకురావటము. ఇదే బ్రాహ్మణుల వృత్తి. ఆ బ్రాహ్మణులైతే నోటితో కథలు వినిపిస్తారు కానీ బ్రాహ్మణులైన మీరు నోటితో మాట్లాడినా, ఉత్సాహాన్ని ఇప్పించేందుకే మాట్లాడుతారు. అవతలి వారు ఎటువంటి ఆత్మ అయినా సరే, మీ విరోధి అయినా సరే... ఎందుకంటే లెక్కాచారం కూడా ఇక్కడే సమాప్తమవ్వాలి, కానీ ఎటువంటి ఆత్మ అయినా సరే, బ్రాహ్మణుల పని ఉత్సాహభరితమైన కథలను వినిపించటము, ఉత్సాహభరితమైన విషయాలను వినిపించటము. వారు ఏడుస్తూ ఉన్నా, మీరు వారిని ఉత్సాహముతో నాట్యం చేయించండి. ఎవరికైనా మనసులో ఉత్సాహము ఉన్నప్పుడు ఏం జరుగుతుంది? పాదాలు నాట్యం చెయ్యటం మొదలుపెడతాయి. ఈ ఫంక్షన్ చేస్తారు కదా, అప్పుడు చివర్లో ఏం చేస్తారు? అందరూ డ్యాన్స్ చేస్తారు కదా! ఇదైతే పాదాలతో చేసే డ్యాన్స్. బ్రాహ్మణ ఆత్మ ఉత్సాహాన్ని ఇప్పించకుండా, ఉత్సాహములో ఉండకుండా ఉండలేదు. ఉత్సాహాన్ని దూరం చేసే విషయాలు ఉంటున్నాయి మరియు ఉంటాయి కూడా, కానీ బాప్ దాదా ఈ సంవత్సరములో పిల్లలందరి పట్ల ఇదే శుభ ఆశను పెట్టుకుంటున్నారు - గతం గతః (జరిగిందేదో జరిగిపోయింది), ఈ రోజు వరకు ఎటువంటి ఆత్మలు సంబంధ-సంపర్కములో ఉన్నా, వారు ఎటువంటివారైనా సరే, నెగెటివ్ వారైనా, ఎదిరించేవారైనా, బ్రాహ్మణ జీవితాన్ని కదిలించేవారైనా కానీ ఈ సంవత్సరము నెగెటివ్ మరియు వ్యర్థమైన దృష్టికోణాన్ని సమాప్తం చెయ్యండి. స్నేహాన్ని ఇవ్వండి, శక్తిని ఇవ్వండి. ఒకవేళ స్నేహాన్ని ఇవ్వలేకపోతే, శక్తిని ఇవ్వలేకపోతే, చూస్తూ, వింటూ, సంపర్కములోకి వస్తూ వ్యర్థమైన మరియు నెగెటివ్ విషయాలను మనసులో పెట్టుకోకుండా అవాయిడ్ చెయ్యండి (తప్పించుకోండి). మనసు మరియు బుద్ధిలో ధారణ అవ్వకూడదు, అవాయిడ్ చెయ్యండి. పరివర్తన చెయ్యండి. నెగెటివ్ ను మరియు వ్యర్థాన్ని పరివర్తన చేసి మనసులో ఇముడ్చుకోండి. ఇలా ఈ రెండు విషయాలను ఎవరైతే అవాయిడ్ చేస్తారో, వారికి బాప్ దాదా ద్వారా, బ్రాహ్మణ పరివారము ద్వారా అత్యంత మంచి మరియు అత్యంత పెద్ద అవార్డ్ లభిస్తుంది. ఇతర ఆత్మలకైతే ఆత్మలే అవార్డు ఇస్తారు. అవార్డులు లభిస్తాయి కదా? మరి ఇది పరమాత్మ ఇచ్చే అవార్డ్. అవాయిడ్ చెయ్యండి, అవార్డ్ తీసుకోండి. ధైర్యము ఉందా? అచ్ఛా.

పాండవులలో ఎవరైతే ఫంక్షన్ జరుపుకున్నారో, వారిలో ధైర్యము ఉందా? అవార్డ్ తీసుకుంటారా? అందరూ చేతులెత్తారు, ఈ రోజు తారీఖును అండర్ లైన్ చేసుకోవాలి. ఈ రోజు తారీఖు ఏంటి? (14 డిసెంబరు) కావున ప్రతి మాసంలో 14వ తారీఖున స్వయాన్ని చెక్ చేసుకోండి. అచ్ఛా - సిల్వర్ జూబ్లీ వారు ఎవరైతే అవార్డ్ తీసుకుంటామని భావిస్తున్నారో, వారు చేతులెత్తండి. ఇతరులను చూసి చేతులెత్తకండి. సిగ్గుగా అనిపిస్తుందని చేతులెత్తకండి. బాప్ దాదా అవకాశాన్ని ఇస్తున్నారు, ఒకవేళ ఎవరిలోనైనా ధైర్యం లేకపోతే ఎత్తకండి, ఏం ఫర్వాలేదు. బాప్ దాదా ఇంకా ఎక్కువ సకాష్ ఇస్తారు, వేరే ఏమీ కాదు. ఇంకా కొంచెం ధైర్యం కావాలి అని అనుకునేవారు ఎవరైనా ఉన్నారా? సిల్వర్ జూబ్లీ చేసుకున్న టీచర్లు ఎవరైనా అలా ఉన్నారా? సరే, ఇక్కడ చేతులు ఎత్తకపోయినా, సిగ్గుగా అనిపిస్తుంటే తర్వాత వ్రాసి ఇవ్వండి. ఫంక్షన్ జరుపుకునేటప్పుడు వ్రాసి ఇవ్వండి, ఒకవేళ మాకు ఎక్స్ ట్రా ధైర్యం కావాలి అని అనిపిస్తే, దాని కోసం విశేషంగా ట్యూషన్ పెడతాము. ఎవరైతే చదువులో బలహీనంగా ఉంటారో, వారికి ఏం చేస్తారు? ట్యూషన్ పెడతారు కదా? అచ్ఛా. మధుబన్ వారు చేతులెత్తండి. నిలబడండి. మధుబన్ వారు అవకాశాన్ని బాగా తీసుకుంటారు. అచ్ఛా, మధుబన్ వారు అవార్డ్ తీసుకుంటారా? అందరూ చేతులెత్తారా? ట్యూషన్ అవసరం లేదా? ధైర్యవంతులు. అచ్ఛా - బాప్ దాదా లెక్క తీసుకుంటారు. మధుబన్ వారికి అభినందనలు.

ఈ సంవత్సరము వీడ్కోలు మరియు అభినందనలకు చెందినది మరియు ఈ సంవత్సరములో విశేషంగా పిల్లలు ఏదైతే సంకల్పము చేసారో, దానిని ప్రాక్టికల్ గా చేసేవారికి బాప్ దాదా యొక్క ఎక్స్ ట్రా సహాయము కూడా లభిస్తుంది. కేవలం దృఢంగా ఉండండి. మధ్యమధ్యలో డ్రామా పరీక్ష తీసుకుంటుంది కానీ సంకల్పములో దృఢంగా ఉండండి. సంకల్పము రూపీ పాదము కదలకూడదు, చలించకుండా ఉండాలి, అప్పుడు బాప్ దాదా ద్వారా ఎక్స్ ట్రా సహాయము అనుభూతి అవుతుంది. కేవలం దానిని తీసుకునే శక్తి కావాలి. ఒకే బలము, ఒకే నమ్మకము... ఏం జరిగినా కానీ, తయారవ్వాల్సిందే. ఈ సంకల్పము రూపీ పాదాన్ని దృఢంగా పెట్టుకోండి. కావున విషయాలైతే వస్తాయి కూడా, కానీ ఎలా అనుభవం చేస్తారంటే విమానంలో వెళ్ళేటప్పుడు మేఘాలు కిందనే ఉండిపోతాయి మరియు స్వయం మేఘాలపైన ఉంటారు. మేఘాలు ఒక మనోరంజక దృశ్యంగా అవుతాయి. అలా ఎంతటి కారు మబ్బులలాంటి విషయాలైనా కానీ, అక్కడ సమస్యకు పరిష్కారము లేక సమాధానము ఆ సమయములో కనిపించకపోయినా కానీ, ఈ మబ్బులు వెళ్ళిపోయేందుకే వచ్చాయి, ఈ మేఘాలు చెదిరిపోయేదే ఉంది, ఉండిపోవు అన్న దృఢ నిశ్చయము ఉండాలి. ఇటువంటి ఎగిరే కళ యొక్క స్థితిలో స్థితులైపోండి, అప్పుడు ఎంతటి గాఢమైన కారు మబ్బులైనా కానీ చెదిరిపోతాయి మరియు మీరు దృఢతా బలంతో సఫలురుగా అయ్యే తీరుతారు. ఇది ఎలా అవుతుంది అని భయపడకండి! మంచే అవుతుంది, ఎందుకంటే బాప్ దాదాకు తెలుసు, సమయము ఎంతగా సమీపంగా వస్తూ ఉంటుందో అంతగానే కొత్త-కొత్త విషయాలు, సంస్కారాలు, లెక్కాచారాలు అనే కారు మబ్బులు వస్తాయి. ఇక్కడే అన్నీ సమాప్తమవ్వనున్నాయి. కొంతమంది పిల్లలు ఏమంటారంటే - రోజురోజుకూ ఇటువంటి విషయాలు ఎక్కువవుతూనే ఉన్నాయి ఎందుకు? ఏ పిల్లలైతే ధర్మరాజుపురిని దాటేది లేదో, అటువంటివారికి సంగమము యొక్క ఈ అంతిమ సమయంలో స్వభావ సంస్కారాలకు చెందిన అన్ని లెక్కాచారాలు ఇక్కడే సమాప్తమవ్వవలసి ఉంటుంది. ధర్మరాజుపురిలోకి వెళ్ళేది ఉండదు. మీ ఎదురుగా యమదూతలు రారు. ఈ విషయాలే యమదూతలు, ఇవి ఇక్కడే అంతమవ్వనున్నాయి, అందుకే జబ్బు బయటకు రావటము అనేది అది అంతమయ్యేందుకు గుర్తు. సమయం సమీపంగా ఉంది అన్నదైతే కనిపించటం లేదు, ఇంకా వ్యర్థ సంకల్పాలు ఎక్కువవుతున్నాయి... అని ఆలోచించకండి! కానీ ఇవి సమాప్తమయ్యేందుకే బయటకు వస్తూ ఉన్నాయి. వాటి పని రావటము మరియు మీ పని ఎగిరే కళ ద్వారా, సకాష్ ద్వారా పరివర్తన చెయ్యటము. భయపడకండి. కొంతమంది పిల్లల విశేషత ఏమిటంటే బయటకు భయపడటం కనిపించదు కానీ లోపల మనసు భయపడుతూ ఉంటుంది. బయటకేమో - లేదు, లేదు, ఏమీ లేదు, ఇలా అయితే జరుగుతూనే ఉంటుంది అని అంటారు. కానీ లోపల దాని సెగ ఉంటుంది. అందుకే బాప్ దాదా ముందు నుండే వినిపిస్తున్నారు - భయపెట్టే విషయాలు వస్తాయి కానీ మీరు భయపడకండి. మీ శస్త్రాలను వదిలిపెట్టకండి. ఎవరైతే భయపడతారో, భయపడినప్పుడు వారి చేతిలోని వస్తువులు జారి కిందపడిపోతాయి. అలాగే మనసులో కూడా భయపడుతారు కదా, అప్పుడు శస్త్రాలు లేక శక్తులు ఏవైతే ఉన్నాయో అవి పడిపోతాయి, మర్జ్ అయిపోతాయి, అందుకే భయపడకండి, మీకు ముందు నుండే తెలుసు. త్రికాలదర్శులుగా అవ్వండి, నిర్భయులుగా అవ్వండి. బ్రాహ్మణులు పరస్పరం సంబంధాలలో నిర్భయులుగా అవ్వద్దు, మాయ విషయంలో నిర్భయులుగా అవ్వండి. సంబంధాలలోనైతే స్నేహము మరియు నిర్మానత ఉండాలి. ఎవరు ఎలా ఉన్నా సరే మీరు మనస్ఫూర్తిగా స్నేహాన్ని ఇవ్వండి, శుభ భావనను ఇవ్వండి, దయ చూపించండి. నిర్మానులుగా అయ్యి వారిని ముందు ఉంచి ఉన్నతిలోకి తీసుకువెళ్ళండి. దీనినే కారణము రూపీ నెగెటివ్ ను సమాధానము రూపీ పాజిటివ్ గా చెయ్యటము అని అంటారు. ఈ కారణము, ఈ కారణము, ఈ కారణము... కారణము లేక సమస్యను పాజిటివ్ సమాధానముగా చెయ్యండి.

బాప్ దాదాకు ఒక విషయంలో అప్పుడప్పుడు నవ్వు వస్తుంటుంది. అది ఏ విషయమో తెలుసా? తెలుసా? ఒకవైపేమో ఛాలెంజ్ చేస్తారు - బాబా, మేము ప్రకృతి జీతులుగా అవుతాము, ప్రకృతిని కూడా పరివర్తన చేస్తాము, ఇలా అంటారు కదా? ప్రకృతిని మారుస్తారు కదా? ఇలా ఛాలెంజ్ చేసేవారు ప్రకృతిని పరివర్తన చెయ్యగలరు. కానీ సంబంధ-సంపర్కాలలో ఏవైనా విషయాలు వస్తే వాటిని సమాధానపరచలేకపోతారు, పరివర్తన చెయ్యలేకపోతారు. ఇది నవ్వొచ్చే విషయం కదా - ప్రకృతి జడమైనది, దాని విషయంలోనైతే ఛాలెంజ్ చేస్తారు కానీ బ్రాహ్మణ ఆత్మలను పరివర్తన చెయ్యటము అనేది చెయ్యలేకపోతారు. ఇంకా ఏం ఆలోచిస్తారు? ఇది జరగదు, ఇది జరిగేదే లేదు, ఇది జరగనే జరగదు, మారనే మారరు. మరి అటువంటప్పుడు ప్రకృతిని ఎలా మారుస్తారు? స్వయం మారి ఇతరులను మార్చండి. సరే, వారు తప్పు, 100 శాతము తప్పు. కానీ మీరు చేసిన ప్రతిజ్ఞ ఏమిటి? బాబాతో ఏ ప్రతిజ్ఞను చేసారు? స్వ పరివర్తనతో విశ్వ పరివర్తన చేస్తాము, ఈ ప్రతిజ్ఞను చేసారా లేక మర్చిపోయారా? చేసాము అనైతే అందరూ అంటారు. ఎటువంటి విషయాలైనా సరే, విషయాలను మార్చేందుకు సహాయం తీసుకోండి కానీ వీరు మారటమే కష్టము అన్న ఈ సర్టిఫికేట్ ను ఇవ్వకండి. సర్టిఫికేట్ ఇవ్వడానికి మీకు అధికారం ఎవరిచ్చారు? ఇదైతే జరిగేదే లేదు, వీరైతే బాగుపడనే

బాగుపడరు అని ఆలోచిస్తున్నారంటే, మిమ్మల్ని జడ్జిగా ఎవరు చేసారు? ఊరికే అలా జడ్జి కుర్చీపై కూర్చుండిపోతారా? లేదంటే వకీలుగా అవుతారు. చాలా నియమాలు, చట్టాలు చెప్తారు, ఇలా కాదు అలా, అలా కాదు ఇలా అని వాదిస్తారు. వకీలుగానూ అవ్వవద్దు, జడ్జిగానూ అవ్వవద్దు. ఈ అధికారాన్ని బాప్ దాదా ఇవ్వలేదు. ఎవరైతే నిమిత్తులుగా ఉన్నారో వారి సహయోగాన్ని తీసుకోండి. ఆ నిమిత్త ఆత్మలు కూడా బాప్ దాదా సలహాతోనే చేస్తారు. వారి మన్మతాన్ని నడిపించరు.

కనుక ఈ సంవత్సరంలో ఈ అన్ని విషయాలను సమాప్తము చెయ్యండి అనగా మనసులో పరివర్తన చెయ్యండి, అవాయిడ్ చెయ్యండి. పైన ఉన్నవారి వరకు విషయాన్ని చేర్చారు, ఇక మీ బాధ్యత సమాప్తము. మీ ద్వారా పరివర్తన అవ్వకపోతే నిమిత్త ఆత్మల వరకు విషయాన్ని చేర్చటము మీ బాధ్యత. ఇక లా ను మీ చేతిలోకి తీసుకోకండి, అప్పుడే అవార్డుకు పాత్రులుగా అవుతారు. కనుక సదా ఉత్సాహములో ఉండండి మరియు ఉత్సాహాన్ని పెంచండి, ఈ స్మృతిలోనే బాప్ దాదా ఇమర్జ్ చేస్తున్నారు. ఎప్పుడైతే స్వయం ఉత్సాహములో ఉంటారో అప్పుడు అందరి చేతులను చేతిలోకి తీసుకుని అనగా మనస్సులోని స్నేహమనే చేతితో చేతిని కలిపి నాట్యము చేస్తారు, సంతోషంగా ఉంటారు. స్థూలమైన చెయ్యి కాదు, మనసుతో స్నేహమనే సహయోగము యొక్క చెయ్యి. దీనినే చేతితో చేతిని కలపటము అని అంటారు. స్నేహమనేది ఏదైనా ఎందుకు చెయ్యలేదు, అంతేకాక ఇది పరమాత్మ స్నేహము, పరమాత్మ ప్రేమ. ఇది చేయలేనిది ఏముంది! అసంభవము అనేది బ్రాహ్మణుల డిక్షనరీలో లేనే లేదు. ఉత్సాహము కలవారు ఎప్పుడూ ఏ విషయములోనూ నిరాశకు, దుఃఖానికి లోను అవ్వరు. అచ్ఛా!

నలువైపుల ఉన్న పరమాత్మ ప్రేమ అనే సుఖమయ, ఆనందమయ ఊయలలో ఊగే లక్కీ మరియు లవ్లీ ఆత్మలకు, సదా దృఢ సంకల్పము ద్వారా సమాధాన స్వరూపులైన శ్రేష్ఠ ఆత్మలకు, సదా పరమాత్మ ఇచ్చే అవార్డును తీసుకునేందుకు పాత్రులైన హీరో పాత్రధారీ ఆత్మలకు, సదా బాప్ దాదా యొక్క పాలనకు రిటర్న్ ఇచ్చే బాబా హృదయ సింహాసనాధికారీ ఆత్మలకు బాప్ దాదా యొక్క పదమా గుణాల, కోటానుకోట్ల కంటే కూడా ఎక్కువ ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- పవిత్రతా రాయల్టీ ద్వారా శ్రేష్ఠ జీవితపు మెరుపును చూపించే విశేషతా సంపన్న భవ

బ్రాహ్మణ జీవితము యొక్క విశేషత - పవిత్రతా రాయల్టీ. ఏ విధంగా రాయల్ కుటుంబానికి చెందినవారి ముఖము మరియు నడవడిక ద్వారా - వీరు ఏదో రాయల్ కులానికి చెందినవారు అని ఎలాగైతే తెలుస్తుందో, అదే విధంగా బ్రాహ్మణ జీవితపు పరిశీలన - పవిత్రతా మెరుపు ద్వారా జరుగుతుంది. ఎప్పుడైతే సంకల్పములో కూడా అపవిత్రత యొక్క నామ-రూపాలు ఉండవో, అప్పుడే పవిత్రత యొక్క మెరుపు అనేది నడవడిక మరియు ముఖము ద్వారా కనిపిస్తుంది. పవిత్రత అంటే కేవలము బ్రహ్మచర్య వ్రతము మాత్రమే కాదు, కానీ ఎటువంటి వికారము అనగా అశుద్ధత యొక్క ప్రభావము ఉండకూడదు, అప్పుడు విశేషతా సంపన్న బ్రాహ్మణ ఆత్మ అని అంటారు.

స్లోగన్:- ఎవరైతే స్వ దర్శనము చేసుకుంటారో, వారే సదా ప్రసన్నచిత్తులుగా, సర్వ ప్రాప్తులకు అధికారులుగా ఉంటారు.

అవ్యక్త్ సైలెన్స్ ద్వారా డబుల్ లైట్ ఫరిశ్తా స్థితిని అనుభవము చెయ్యండి

సాకార రూపములో ఎలా అయితే ఒక డ్రెస్ ను మార్చుకుని మరొక డ్రెస్ ను వేసుకుంటారో, అలా సాకార స్వరూపపు స్మృతిని వదిలి ఆకారీ ఫరిశ్తా స్వరూపులుగా అవ్వండి. ఫరిశ్తాతనపు డ్రెస్ ను క్షణములో ధరించండి. ఈ అభ్యాసము బహుకాలముగా ఉండాలి, అప్పుడు అంతిమ సమయములో పాస్ అవ్వగలరు.